
సాక్షి పల్నాడు

ఆదివారం । 13 । ఆగస్టు । 2023



వానల కోసం గంగమ్మకు పూజలు

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు): పెదగొట్టిపాడులో శనివారం వానల కోసం ప్రత్యేక పూజలు చేశారు. బిందెలతో నీటిని మోసుకువెళ్లి దేవాలయంలో కొలువుదీరిన గంగమ్మకు పోశారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద శనివారం 4,513 క్యూసెక్కులు విడుదల చేశారు.



రూ. ఐదు లక్షల విరాళం

వినుకొండ(నూజెండ్ల): రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణానికి దాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెగండ్ల రామ కోటేశ్వరరావు రూ.5 లక్షలను సంఘం సభ్యులకు అందజేశారు.

న్యూస్‌రీల్

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయాలి

పాత గుంటూరు : ఆజాదీ కా అమృత్ మహోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నా భూమి–నా దేశం, నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 13వ తేదీ నుంచి 15 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఇల్లు, వ్యాపార సంస్థలలో జాతీయ జెండాను ఎగురవేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు అన్ని మున్సిపాలిటీలు, మండల పరిషత్ అధికారులకు, గ్రామ పంచాయతీలకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జెండా ఎగరవేసిన తర్వాత సెల్ఫీ దిగి www.harghartiranga.com నందు పొందుపరచాలని కోరారు.

కాకుమానులో 46.6 మి.మీ వర్షం

కొరిటిపాడు(గుంటూరు) : గుంటూరు జిల్లాలో శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు అత్యధికంగా కాకుమాను మండలంలో 46.6 మిల్లీ మీటర్లు వర్షం పడగా, అత్యల్పంగా చేబ్రోలు మండలంలో 3.8 మి.మీ వర్షం పడింది. సగటున 10.3 మి.మీ వర్షపాతం నమోదైంది. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి... పొన్నూరు మండలంలో 30.2 మి.మీ., గుంటూరు పశ్చిమ 21.2, గుంటూరు తూర్పు 17.2, తుళ్ళూరు 13, ఫిరంగిపురం 11.6, దుగ్గిరాల 10.8, తెనాలి 10.6, పెదనందిపాడు 10, మేడికొండూరు 6.4, కొల్లిపర మండలంలో 4.4 మి.మీ చొప్పున వర్షం పడింది.

క్రీడా ప్రతిభ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేట ఈస్ట్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం అందించే స్కూల్ గేమ్స్ క్రీడా ప్రతిభ అవార్డ్–2023కు జిల్లాలోని పాఠశాలలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సిహెచ్.కోటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడారంగంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులను తయారు చేసిన అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలు ఈనెల 16వ తేదీలోగా తమ దరఖాస్తులను డీఈఓ కార్యాలయంలో అందజేయాలని కోరారు. జిల్లా పరిధిలో ఐదు పాఠశాలలకు అవార్డు అందిస్తారని తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు 2022–23 విద్యా సంవత్సరంలో తమ పాఠశాల నుంచి స్కూల్ గేమ్స్‌లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థుల వివరాలను ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ధృవీకరించి, ప్రతిపాదనలను పంపాలని కోరారు.

సాగర్ నీటిమట్టం



విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 517.10 అడుగుల వద్ద ఉంది. జలాశయం నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 25,365, ఎస్‌ఎల్‌బీసీకి 450 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 864.30 అడుగుల వద్ద ఉంది.

14న నవోదయం కార్యక్రమం రద్దు

నరసరావుపేట: జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రతి నెలా 14వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీల మేలు కోసం నిర్వహించే నవోదయం ఆగస్టు 15 వేడుకల సందర్భంగా రద్దు చేస్తునటు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 15 వేడుకల్లో పాల్గొనాల్సిన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. ఆగస్టు 14న కలెక్టర్ కార్యాలయానికి రావద్దని, ఆగస్టు 15 వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ కోరారు.

లోకేష్ పలాయన యాత్ర

- ప్రగతిపై వైఎస్సార్ సీపీ సవాళ్లకు స్పందనేది
- సెల్ఫీ ఛాలెంజ్‌లకూ జవాబు లేదాయె
- అభివృద్ధిపై మూగబోయిన యువ'గళం'
- నేతల అబద్ధపు ఆరోపణల స్క్రిప్టులతో సరి
- యువగళం యాత్రపై టీడీపీ సీనియర్ల పెదవి విరుపు



వినుకొండ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వేయించిన ఫ్లెక్సీలు (ఫైల్)

సాక్షి, ప్రత్యేక ప్రతినిధి: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చెప్పుకోలేక పల్నాడులో లోకేష్ యువగళం పాదయాత్ర పలాయన యాత్రగా ముగిసిందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఆగస్టు ఒకటిన వినుకొండ నియోజకవర్గంలో మొదలై మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో శనివారంతో ముగిసిన యాత్ర మూగబోయిందని టీడీపీలోని సీనియర్లే పెదవి విరుస్తున్నారు. పగటి నడక తక్కువ రాత్రి యాత్ర ఎక్కువ అన్న చందంగా సాగిన యువగళం వలన అటు పార్టీకైనా, ఇటు తమకైనా ప్రయోజనం ఎంతమేరకు ఉంటుందని తమ అనుయాయులతో బేరీజు వేసుకున్న నాయకులు నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారనేది పార్టీ వర్గాల సమాచారం. పల్నాడు ప్రాంతంలో ఆయా పార్టీల క్యాడర్‌కు కట్టుబడి ఉండే తత్వం వలన అక్కడక్కడా హడావుడి కనిపించిందే తప్ప అదనంగా కలిసొచ్చిన ప్రయోజనం కనీసమైనా లేదని ముఖ్యనేతలు వాపోతున్నారనేది సమాచారం.

- సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో తమ హయాంలో జరిగిన అభివృద్ధి ఇంతలా ఉంది... మరి మీ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో చెప్పమని ఎక్కడికక్కడ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలు చేసిన ఛాలెంజ్‌లకు టీడీపీ నుంచి కనీస స్పందన కరవైంది. పల్నాడు జిల్లా పరిధిలో ఎక్కడికైనా, ఎప్పుడైనా అభివృద్ధిపై చర్చకు సిద్ధమని ఎన్నిసార్లు సవాళ్లు విసిరినా మాట పెగల్లేదు. సింగడు అద్దంకికి పోనూ పోయాడు, రానూ వచ్చాడన్న చందంగా లోకేష్ యువగళం పాదయాత్ర మిగిలిపోయిందని పార్టీ నేతలే అభిప్రాయపడుతుండటం పరిశీలనాంశం.

ఎక్కడికక్కడ ప్రగతి పనులతో....

సీఎం జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎంతెంత వెచ్చించామనే వివరాలను శాసనసభ్యులు స్పష్టంగా తెలియజేయడం నియోజకవర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గత, ప్రస్తుత ప్రభుత్వాల మధ్య పనితీరుపై బేరీజుకు, అవగాహనకు వీలుకలిగింది. ప్రభుత్వం ఎవరెవరికి ఏయే ప్రయోజనాలను కలిగించిందనేది గడప గడప వద్దకు నాయకులు వెళ్లి వివరించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇంకేమైనా మీకు చేయాల్సిన పనులు మిగిలిపోయాయా చెప్పండంటూ ప్రభుత్వమే ప్రత్యేకంగా అడిగి తెలుసుకుని మరీ పూర్తి చేస్తోంది.

- లోకేష్ నడిచే దారిలో ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి తమ నియోజకవర్గ అభివృద్ధిని బొల్లా బ్రహ్మనాయుడు వివరించడం స్థానికులను ఆలోచింపచేసినవే. వినుకొండ పట్టణ దాహార్తిని తీర్చిన వైనాన్ని, కొనసాగుతున్న వాటర్‌గ్రిడ్ పనులు, హార్టికల్చర్ కళాశాల, వంద పడకల ఆసుపత్రి, రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి, పట్టణంలో రోడ్ల విస్తరణ, పేదలకు 5118 ఇళ్ల నిర్మాణం తదితరాలన్నీ ప్రజల కళ్లెదుట కనిపిస్తున్నాయి. నెలకు రూ.4 కోట్లు చొప్పున తాగునీటి సరఫరాకు ఖర్చుచేశామన్న దాంట్లో ఎంత బొక్కారో చెప్పండన్న ఎమ్మెల్యే బొల్లా ప్రశ్నకు టీడీపీ నుంచి సమాధానం కరవైంది. తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలన్న సవాల్‌కు జవాబు లేకపోయింది.
- తాము చెబుతున్న వాటిపై నేరుగా చర్చించడానికి ఎప్పుడైనా, ఎక్కడికైనా వస్తామని చాలెంజ్ చేశారు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి. చర్చకు తానొక్కడే రావడానికి సిద్ధమంటూ సెల్ఫీ ఛాలెంజ్‌లు సైతం విసిరారు. పిడుగురాళ్లలో రూ.500 కోట్లతో మెడికల్ కాలేజీ, 89 వేల ఇళ్లకు తాగునీటి వసతి కల్పన పనులు, పిడుగురాళ్ల పట్టణంలో రూ.942.30 కోట్లతో పనులు, రూ.1500 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, 18,789 మంది పేదలకు ఇంటి నివేశన పట్టాలు, ఆటోనగర్ అభివృద్ధి తదితర ప్రగతిని వివరిస్తూ మీ హయాంలో ఏం చేశారో చెప్పాలని చేసిన సవాళ్లకు టీడీపీ నుంచి ఉలుకూపలుకూ లేదు.
- దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి సీఎంగా వ్యవహరించినప్పుడు, ప్రస్తుత సీఎం నేతృత్వంలో మాచర్ల ప్రగతిని పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సవివరంగా వెల్లడిస్తూ పల్నాడు ప్రజలను టీడీపీ మోసగించడం తప్ప మరేం చేసిందని నిలదీశారు. వెల్దుర్తి మండల పరిధిలో 1996, 2019లో వరికపూడిసెలకు చంద్రబాబు శంకుస్థాపన చేసి వదిలేశారని, తాజాగా లోకేష్ కూడా డ్రామా నడిపారని ఎద్దేవా చేశారు. కొప్పునూరు, అనుపు లిఫ్ట్ ఇరిగేషన్ , సత్రశాల టెయిల్ పాండ్ డ్యాం, మాచర్ల పట్టణంలో నాలుగేళ్లలో రూ.2600 కోట్లతో ప్రగతి పనులు, నియోజకవర్గ పరిధిలోని మూడు జాతీయ రహదారుల అభివృద్ధి, యాభై పడకల ఆసుపత్రి ఆధునికీకరణ, 20 వేల మందికి ఇళ్ల పట్టాలు, జగనన్న కాలనీలను వివరిస్తూ టీడీపీ ఏం చేసిందనే ప్రశ్నలకు లోకేష్, బృందం నుంచి జవాబు కొరవడింది.
- సత్తెనపల్లికి ఫలానా శాశ్వత అభివృద్ధి పనులు చేశామని చెప్పుకునేందుకు ఏమీలేక ఎక్కడో సభతో సరిపెట్టుకుని లోకేష్ పలాయనం చిత్తగించారని మంత్రి అంబటి రాంబాబు తూర్పారపట్టారు. సత్తెనపల్లి వాసుల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధితో పాటు 96 మంది వైద్యులు, వైద్య సిబ్బంది నియామకం, ప్రమాదాలకు నెలవుగా ఉన్న పేరేచర్ల – కొండమోడు మార్గం 49.91 కి.మీలను నాలుగు వరుసలుగా విస్తరణ పనులు, రూ.491.46 కోట్లతో సంక్షేమం, రూ.172.15 కోట్లతో అభివృద్ధి పనులు, అగ్రి టెస్టింగ్ ల్యాబ్, తండాలను పంచాయతీలుగా చేయడం తదితరాలను గుర్తుచేస్తూ మీ హయాంలో ప్రగతి ఏదనే అంబటి ప్రశ్నకు లోకేష్ నుంచి సమాధానం లేదు.
- పెదకూరపాడును ఏమాత్రం పట్టించుకోని టీడీపీకి ప్రస్తుత ప్రగతి పనులు మింగుడు పడనీయడం లేదు. రూ.2032.67 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వివరిస్తూ మీ సంగతేంటని నిలదీస్తున్నారు. మాదిపాడు వద్ద కృష్ణానదిపై రూ.60.54 కోట్లతో వంతెన నిర్మాణం, అమరావతి – రాజుపాలెం మధ్య రూ.148.95 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్ అభివృద్ధి, క్రోసూరులో పాలిటెక్నిక్ కాలేజీ, కస్తూర్బా పాఠశాల, గురుకుల పాఠశాలలో భవన నిర్మాణాలు, ఎత్తిపోతల పథకాలు, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీల పనులు, వివిధ సామాజికవర్గాలకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు.. వాటిని ఎమ్మెల్యే వివరించడం టీడీపీకి నోటమాట రాకుండా చేస్తోంది. తమ ప్రత్యర్థులపై స్థానిక నాయకులు రాసిచ్చిన అబద్ధపు ఆరోపణల స్క్రిప్టులను చదవడం, తమ ప్రభుత్వ హయాంలో చేసిందేమీ లేక చెప్పుకోలేకపోవడం, వైఎస్సార్ సీపీ ప్రతినిధుల చాలెంజ్‌లకు స్పందించ లేకపోవడంతో పల్నాడులో లోకేష్ యువగళం పాదయాత్ర పలాయనయాత్రగా ముగిసిందనేది పరిశీలకుల అభిప్రాయం.

జీజీహెచ్‌లో శిశు వైద్యసేవలు భేష్

కేంద్ర శిశు ఆరోగ్య విభాగం డెప్యూటీ కమిషనర్ డాక్టర్ శోభన గుప్తా




పిల్లల వైద్యులతో డాక్టర్ శోభన గుప్తా

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్‌లో నవ జాత శిశు సంరక్షణ కోసం వైద్యులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని కేంద్ర శిశు ఆరోగ్య విభాగం డెప్యూటీ కమిషనర్ డాక్టర్ శోభన గుప్తా అన్నారు. శనివారం జీజీహెచ్‌లోని నవజాత శిశువుల చికిత్స వార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ శోభన గుప్తా మీడియాతో మాట్లాడుతూ శిశువులకు వైద్య సేవలు అందించే విషయంలో వైద్యులు అంకితభావంతో పనిచేస్తున్నారని చెప్పారు. రాబోయే రోజులలో నవ జాత శిశువుల మరణాలను తగ్గించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అందుకు అవసరమైన నిధుల కేటాయింపు, ఈ -ఆస్పత్రికి 40 పడకలను అందుబాటులో తీసుకుని వచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు. ఈ-ఆసుపత్రిలో నవజాత శిశువుల సంరక్షణ యూనిట్లు బాగా పని చేస్తున్నాయని వెల్లడించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ వార్డులలో పలు మార్పులు తీసుకొస్తున్నామని, ఎంసీహెచ్ వార్డు నిర్మాణం పూర్తి అయితే మాత శిశు సంరక్షణ చాలా బాగుంటుందని తెలిపారు. పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ పద్మలత, నవజాత శిశు సంరక్షణ యూనిట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ కుమార్, డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ఎస్ శ్రీనివాస ప్రసాద్, ఎస్ఎన్‌సీయూ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె.అర్జున రావు, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకట సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మరణించినా సజీవం

- అవయవ మార్పిడులకు 'జీవన్‌దాన్' తోడ్పాటు
- నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం



గుంటూరు మెడికల్: అవయవదానం వల్ల మరొకరికి నూతన జీవితాన్ని ఇవ్వటంతోపాటుగా, మరణించినా జీవించి ఉండొచ్చు. భారతదేశంలో అవయవదానంపై అంతగా అవగాహన లేకపోవటంతో 2022లో 1,589 కిడ్నీ మార్పిడి, 761 లివర్ మార్పిడి, 250 గుండె మార్పిడి ఆపరేషన్లు మాత్రమే జరిగాయి. ప్రతిఏడాది ఆగస్టు 13న వరల్డ్ ఆర్గాన్ డొనేషన్ డేను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం.

జీవన్‌దాన్ ద్వారా....

విజయవాడ కేంద్రంగా జీవన్‌దాన్ తన కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఆన్‌లైన్‌లో జీవన్‌దాన్ వెబ్‌సైట్‌లో అవయవాలు కావాల్సిన వారు దరఖాస్తు చేసుకోవాలి. ఎవరైనా చనిపోయిన వారు(బ్రెయిన్ డెడ్) అవయవదానం చేసేందుకు తమ పేర్లు నమోదు చేసుకుని ఉంటే వారి అవయవాలను సేకరించి అవయవమార్పిడికి దరఖాస్తు చేసుకున్న వారికి అందిస్తారు.

ఏ అవయవాలు దానం చేయవచ్చు..

మనిషి మరణానంతరం కళ్లు, గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ, లివర్, జీర్ణ వ్యవస్థలోని ప్యాంక్రియాస్, పేగులు దానం చేయవచ్చు. రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి తలకు రక్త సరఫరా నిలిచిపోవడంతో బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారణ అయిన వారి నుంచి మాత్రమే అవయవాలను సేకరిస్తారు.

ఎంత సమయం పడుతుంది...

మానవ శరీరంలోని ఉపయోగపడే అవయవాలు బ్రెయిన్ డెడ్ కేసు నుంచి బయటకు తీసేందుకు ఐదు గంటల సమయం పడుతుంది. అవయవాలు సేకరించిన పిదప గుండె, లంగ్స్‌ను మూడు గంటల్లోగా అమర్చాలి. లివర్‌ను 5 నుంచి 8 గంటలలోపు, కిడ్నీలను 15 నుంచి 18 గంటల్లోపు అమర్చాలి. లేని పక్షంలో సేకరించిన అవయవాలు పనిచేయకుండా పోతాయి. కళ్లు చాలా కాలం నిల్వ చేయవచ్చు. శరీరం నుంచి సేకరించిన అవయవ భాగాలను 'యూ డబ్ల్యూ సొల్యూషన్' అనే చల్లని ద్రావకంలో ఉంచి ఐస్‌బాక్సుల్లో భద్రం చేసి అవయవ దానం కోసం ఎదురు చూస్తున్నవారికి అమర్చుతారు.

రిజిస్ట్రేషన్ ఇలా..

అవయవదానం చేయాలనుకునే వ్యక్తులు ముందస్తుగా తన కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తనకు తెలిసినవారందరికి తాను అవయవదానం చేస్తున్నట్లు తెలియజేయాలి. ఇలా తెలియజేయడం వల్ల సదరు వ్యక్తి చనిపోయిన పిదప అతని కోరిక మేరకు వారి తల్లిదండ్రులు, లేదా, బంధువులు, లేదా కుటుంబ సభ్యులు అవయవదానం చేసేందుకు వీలు కలుగుతుంది. ప్రభుత్వం జీవన్‌దాన్ అనే పథకాన్ని 2014లో ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా బ్రెయిన్ డెడ్ అయిన కేసుల నుంచి అవయవాలు సేకరిస్తారు. www.jeevandan.ap.gov.in వెబ్‌సైట్‌లో డోనర్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకున్నవారికి ప్రభుత్వం ఆర్గాన్ డోనార్ కార్డును అందజేస్తుంది.

గుంటూరులో అనుమతి ఉన్న హాస్పటల్స్....

జీవన్‌ధాన్ పథకం ద్వారా గుంటూరు జీజీహెచ్, చిన కొండ్రపాడులోని కాటూరి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పటల్, గుంటూరులోని వేదాంత హాస్పటల్, రమేష్ హాస్పటల్, శివ హాస్పటల్, సురక్ష హాస్పటల్, వడ్లమూడిలోని డీవీసీ హాస్పటల్, చినకాకానిలోని ఎన్ఆర్ఐ హాస్పటల్ వారు అవయవాలు సేకరించి ఆపరేషన్లు చేసే అనుమతిని కల్గి ఉన్నారు.

అవయవాలు కావాల్సి వస్తే...

అవయవమార్పిడి కోసం జీవన్‌ధాన్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేయించుకోవాలి. నమోదు చేయించుకున్నవారికి సీరియల్ నెంబరు ఇస్తారు. ఎవరైనా అవయవదానం చేసేందుకు వెబ్‌సైట్‌కు సమాచారం ఇస్తే తక్షణమే సీరియల్ నెంబరు ప్రకారం ముందస్తు వరుసలో ఉన్నవారికి అవయవాలు అమర్చేలా జీవన్‌దాన్ నిర్వాహకులు చేస్తారు.


ఉచితంగా గుండె మార్పిడి ఆపరేషన్లు..



గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో సహృదయ హెల్త్, మెడికల్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవన్‌దాన్ కార్యక్రమం ద్వారా గతంలో నాలుగు గుండె మార్పిడి ఆపరేషన్లు ఉచితంగా చేశాం. ఎంతో ఖరీదైన గుండె మార్పిడి ఆపరేషన్లు సైతం ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చించి ఉచితంగా చేయిస్తోంది. ఆపరేషన్ అనంతరం ఏడాదిపాటు ఉచితంగా మందులు కూడా ప్రభుత్వం అందిస్తోంది. కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు, బోన్‌మ్యారో ఆపరేషన్లు కూడా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం ఉచితంగా చేయిస్తోంది.

– డాక్టర్ ఆళ్ల గోపాలకృష్ణగోఖలే, గుండె, ఊపిరితిత్తుల మార్పిడి శస్త్రచికిత్స నిపుణులు

బ్లడ్ గ్రూప్ మ్యాచ్ కాకపోయినా కిడ్నీ ఆపరేషన్లు..



బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అవ్వకపోయినా కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేసే ఆధునిక వైద్య పద్ధతి నేడు అందుబాటులోకి వచ్చింది. కిడ్నీ రోగులకు ఈ విధానం ఒక వరం. గతంలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ చేయాలంటే తప్పనిసరిగా బ్లడ్ గ్రూప్ మ్యాచ్ అవ్వాలి. ఇమ్యూనో ఎషరప్షన్ అనే వైద్య పద్ధతి ద్వారా వేదాంత హాస్పటల్‌లో కిడ్నీ మార్పిడి ఆపరేషన్‌లు విజయవంతంగా చేస్తున్నాం.

– డాక్టర్ చింతా రామకృష్ణ, నెఫ్రాలజిస్టు, గుంటూరు

లోకేష్ పప్పు కాదు.. సుద్ద పప్పు

- సీఎం వైఎస్ జగన్ హయాంలో పెదకూరపాడులో సంక్షేమం, అభివృద్ధి పరుగులు
- పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

నగరంపాలెం: ఎమ్మెల్యేగా గెలవని నారా లోకేష్, వచ్చే ఎన్నికల్లో సీటు ఉందో, లేదో తెలియని కొమ్మాలపాటి శ్రీధర్‌లు తనపై నోరేసుకుని మాట్లాడటం విడ్డూరంగా ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎద్దేవా చేశారు. గుంటూరు ఆర్టీఓ సమీపంలోని ఆయన కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ హయాంలో రూ.2,400 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని అంటున్నారని, ఆ అభివృద్ధి పనులు ఎక్కడెక్కడ జరిగాయో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటిదాకా చేపట్టిన అభివృద్ధి పనులపై కొద్ది రోజుల క్రితమే ఆయనకు సెల్ఫీ ద్వారా ఫొటోలు, వీడియో పంపించానని ఆయన గుర్తుచేశారు. ఇప్పటి వరకు ఆ సెల్ఫీలకు స్పందనలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, నియోజకవర్గంలో నాలుగేళ్లల్లో దాదాపు రూ.1,400 కోట్లతో సంక్షేమ పథకాలను అందించామని చెప్పారు. రూ.660 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నారా లోకేష్ కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని, ఆయనకు స్క్రిప్ట్ రాసిచ్చే వారు అవగాహన లేని వ్యక్తిగా ఉన్నారన్నారు. లోకేష్‌ను పప్పు అని వ్యాఖ్యానిస్తుంటే ఇప్పటివరకు అర్థం కాలేదని, అయితే ఆయన్ను సుద్దపప్పు అని టీడీపీ వాళ్లే నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రలో ఎంతో అవగాహనతో ప్రజల వద్దకెళ్లి సమస్యలను తెలుసుకుంటూ సాగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని వర్గాల ప్రజల సమస్యలను సీఎం వైఎస్ జగన్ పరిష్కరించారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 95 శాతం పైగా అమలు చేశారని చెప్పారు. 2024 ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ మళ్లీ అధికార పగ్గాలు చేపడుతుందన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి పనులకు నారా లోకేష్, కొమ్మాలపాటి శ్రీధర్‌కు ఆహ్వానం పంపిస్తానని తెలిపారు. తనకు 400 ఎకరాల భూమి ఉందని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారని, ఆ భూమి ఎక్కడ ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ భూముల వివరాలు చెబితే వెంటనే ఎస్సీ, ఎస్టీలకు పంపిణీ చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా గెలవని నారా లోకేష్ మూర్ఖుడని, ప్రజలకు ఏమిచేయలేడని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కొన్ని గ్రామాల్లో రూ.88 కోట్లతో ఇంటింటికి ఉచితంగా కుళాయిలు అందించామని, మిగతా గ్రామాల్లోనూ అమలవుతుందని చెప్పారు. నియోజకవర్గ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై ఛాయా చిత్రాలను విడుదల చేశారు.

ఏసీబీ వలలో విద్యుత్‌శాఖ ఏడీఈ

పిట్టలవానిపాలెం: రూ.70వేలు లంచం తీసుకుంటూ విద్యుత్‌శాఖ ఏడీఈ ఏసీబీ అధికారులకు శనివారం దొరికిపోయాడు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తే తెలిపిన వివరాల మేరకు... బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన అలీ బాషా చందోలు శివారులో ఐస్ ఫ్యాక్టరీని నిర్మించుకుని అక్కడ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి, కనెక్షన్ తీసుకునేందుకు చెరుకుపల్లి సబ్ డివిజన్ ఏడీఈ శ్యాంసుందర్‌బాబును కలిశారు. దీనిపై ఏడీఈ రూ.1.10లక్షలు లంచం డిమాండు చేశాడు. ఈక్రమంలో గత కొన్ని రోజుల క్రితం రూ.40 వేలు ఏడీఈకి అలీబాషా అందజేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని అలీ బాషా ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మిగిలిన నగదు రూ.70వేలను శనివారం చందోలులో ఏడీఈ శ్యాంసుందర్‌బాబుకు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుని ఫిర్యాదు నమోదు చేసుకుని, శ్యాంసుందర్ బాబును విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈదాడుల్లో డీఎస్పీలు టీవీవీ ప్రతాప్‌కుమార్, సత్యానంద్, సీఐలు రవిబాబు, నాగరాజు, అంజిబాబు, సురేష్‌బాబు, మన్మధరావు, ఎస్ఐ మూర్తి పాల్గొన్నారు.

కళల్లో చిత్రలేఖనానికి ఎంతో ప్రాధాన్యం

కళాపీఠం వేడుకల్లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు.దుర్గాప్రసాద్


సభలో మాట్లాడుతున్న జస్టిస్ దుర్గాప్రసాద్

పాతగుంటూరు: కళారంగంలో చిత్రలేఖనానికి ఎంతో ప్రాధాన్యం ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం కళాపీఠం, ఇన్‌టాక్ సంయుక్త నిర్వహణలో కళాపీఠం స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సభకు కళాపీఠం అధ్యక్షుడు ఎస్.వి.ఎస్.లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జస్టిస్ యు.దుర్గాప్రసాద్, మాజీ ఐపీఎస్ అధికారి వి.వి.లక్ష్మీనారాయణ, అభ్యుదయ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ బి.రోహిణీదేవి పాల్గొన్నారు. జస్టిస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 64 కళల్లో జీవకళలుగా ఐదు (నృత్యం, సంగీతం, శిల్పం, కవిత్వం, చిత్ర లేఖనం) గుర్తింపు పొందాయని తెలిపారు. ఇందులో చిత్రకళ వస్తువులు, ప్రదేశాలు, వ్యక్తుల్ని సజీవంగా కళ్లకు కట్టినట్లు చూపించడంలో ప్రాముఖ్యత పొందిందని పేర్కొన్నారు. చిత్రకళకు జీవం పోసే కళాకారుల్ని ప్రోత్సహించేందుకు కళాపీఠం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం తెలిపారు. తనకు కవిత్వం తరువాత ఎంతో ఇష్టమైనది చిత్రలేఖనమని చెప్పారు. ప్రముఖ చిత్రకారుడు రాజా రవివర్మను స్ఫూర్తిగా తీసుకుని చిత్రకారులు ముందుకుసాగాలని సూచించారు. మాజీ ఐపీఎస్ వి.వి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చిత్రకళకు, పోలీసు విభాగానికి మంచి సంబంధాలున్నాయని తెలిపారు. పలు కేసుల్లో వ్యక్తి ఆచూకీ తెలియని పరిస్థితుల్లో చిత్రకారులే తమ కళ ద్వారా అతడ్ని చూపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. కళల్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సూచించారు. చిన్నారుల్లో సృజనాత్మకశక్తిని పెంపొందించేందుకు చిత్ర ప్రదర్శనల్ని వారికి చూపించాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి జిల్లాలో ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అతిథుల్ని సత్కరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 50 మంది ప్రసిద్ధ చిత్రకారుల ప్రదర్శన, శిబిరం ఆకట్టుకుంది. కళాపీఠం ఉపాధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి ఎస్. విజయ్‌కుమార్, ఉస్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

బాలుడిపై లైంగిక దాడి కేసులో యువకుడి అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జనార్థనరావు, పక్కన అర్బన్ సీఐ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

చేబ్రోలు: ఆరేళ్ల బాలుడిపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడ్ని పొన్నూరు పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పొన్నూరు పట్టణ పోలీసుస్టేషన్‌లో శనివారం తెనాలి డీఎస్పీ బి.జనార్దనరావు, అర్బన్ సీఐ ఎండీ. ఖాజా అల్తాఫ్ హుస్సేన్ వివరాల్ని వెల్లడించారు. డీఎస్పీ మాట్లాడుతూ పొన్నూరు పట్టణం నిడుబ్రోలు సాయి నగర్‌కు చెందిన తమ్మిశెట్టి దుర్గాప్రసాద్ కుటుంబం కొంతకాలంగా పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో నివసిస్తోంది. నిడుబ్రోలులోని సాయి నగర్‌లో జరిగే పెద్దకర్మ నిమిత్తం తమ్మిశెట్టి దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులందరితో కలసి హాజరయ్యాడు. ఈ సమయంలో క్రాంతి ట్రాన్స్‌పోర్టులో ముఠా కూలీగా పనిచేస్తున్న పొన్నూరు తెలగపాలేనికి నాగిశెట్టి పవన్ సంజయ్ బాలుడికి మాయమాటలు చెప్పి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలుడి కేకలు విని అటుగా వచ్చిన పిల్లాడి బాబాయ్ రాకను గమనించి నిందితుడు పారిపోయాడు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. నిందితుడిని మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

డ్రాగా ముగిసిన టెస్ట్ మ్యాచ్

నరసరావుపేటఈస్ట్: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏసీఏ ఎస్.కె.ఆర్.బి.ఆర్. క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న అండర్–16 బాలుర సెంట్రల్ జోన్ మూడు రోజుల టెస్ట్ మ్యాచ్‌లో భాగంగా జరిగిన ప్రకాశం, పశ్చిమ గోదావరి జట్ల మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఓవర్‌నైట్ స్కోర్ 4 వికెట్ల నష్టానికి 78 పరుగులతో శనివారం బ్యాటింగ్ ప్రారంభించిన ప్రకాశం జట్టు ఆట ముగిసే సమయానికి 7వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. జట్టులోని మనీష్ 69, అక్షయ్ 58 పరుగులు చేయగా, జోష్వింత్ 19, వెంకట్ 15 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. పశ్చిమగోదావరి బౌలర్ షణ్ముఖ్ 3 వికెట్లు సాధించాడు. మ్యాచ్ డ్రా కావటంతో ఇరుజట్లుకు 2 పాయింట్లు చొప్పున లభించాయి. మ్యాచ్‌ను ఏసీఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యుడు కె.వి.పురుషోత్తమరావు పర్యవేక్షించారు.

నాలుగు మండలాల్లో వర్షం నిల్

నరసరావుపేట: జిల్లాలోని పలు మండలాల్లో గడిచిన 24గంటల వ్యవధిలో 323.6 మి.మీటర్ల వర్షం కురిసింది. ఈనెల 12రోజులలో కురిసిన అత్యధిక వర్షం ఇదే. ఈనెల సాధారణ వర్షపాతం 3913.0 మి.మీటర్లు కురియాల్సి ఉండగా ఇప్పటివరకు 493.2 మి.మీటర్ల వర్షమే కురిసింది. మండలాల వారీగా గడిచిన 24గంటల వ్యవధిలో కురిసిన వర్షాన్ని పరిశీలిస్తే...రెంటచింతల 30.2 మి.మీ, గురజాలలో 5.4, దాచేపల్లిలో 23.4, పిడుగురాళ్లలో 23.6, మాచవరంలో 30.8, బెల్లంకొండలో 16.4, అచ్చంపేటలో 19.0, క్రోసూరులో 10.2, అమరావతిలో 12.6, పెదకూరపాడులో 8.2, సత్తెనపల్లిలో 25.6, రాజుపాలెంలో 30.2, నకరికల్లులో 10.4, బొల్లాపల్లిలో 2.4, వినుకొండలో 8.6, నూజెండ్లలో 3.4, శావల్యాపురంలో 0.6, ఈపూరులో 3.2, రొంపిచర్లలో 4.2, నరసరావుపేటలో 7.2, ముప్పాళ్లలో 38.4, నాదెండ్లలో 6.2, యడ్లపాడులో 3.4 మి.మీటర్ల వర్షం కురిసింది. ఈనెలలో ఇప్పటివరకు మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలాల్లో వర్షం కురవకపోవడం గమనార్హం.

ఇది మహిళా పక్షపాతి ప్రభుత్వం

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ పోతుల సునీత

చీరాల: మహిళా సాధికారత అంటే ఇలా ఉంటుందా.. అని చేసి చూపించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతుల సునీత అన్నారు. శనివారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం జగన్ మహిళా సాధికారతను పెంపొందించేందుకు విప్లవాత్మక మార్పులు చేశారన్నారు. డ్వాక్రా గ్రూపు సంఘాలకు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద నాలుగు విడతలుగా సొమ్మును బ్యాంకు అకౌంట్లలో జమ చేశారన్నారు. అమలాపురంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సున్నా వడ్డీ పథకంతో నగదును జమ చేశారన్నారు. రాష్ట్రంలోని 9.50 లక్షల డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని, నాలుగు సంవత్సరాలలో రూ.5 వేల కోట్లు పథకం కింద వారి బ్యాంకు అకౌంట్లలో జమ చేశారన్నారు. మహిళా సాధికారతతో దేశంలో పరపతి పెరిగిందన్నారు. డ్వాక్రా మహిళలు కిరణా షాపులు, హోటళ్లు, మహిళా మార్టులు వంటివి ఏర్పాటు చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందుతూ దేశానికే ఆదర్శమవుతున్నారని అన్నారు. అలానే మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో డ్వాక్రా సంఘాలకు చేసిందేమి లేదన్నారు. వారికి మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారే గాని వారి సంక్షేమాన్ని గాలికొదిలేశారన్నారు. గతంలో చేయకుండా ఇప్పుడు మహిళాభివృద్ధికి ఏదేదో చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బురదజల్లే కార్యక్రమాలను చేస్తున్నారన్నారు. ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కడతారన్నారు.

జనసేన నేత స్వాములుపై కేసు

రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన స్వాములు

వేటపాలెం: జనసేన నేత ఆమంచి శ్రీనివాసరావు (స్వాములు)పై వేటపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. చీరాల డీఎస్పీ ఎస్ ప్రసాదరావు తెలిపిన వివరాల మేరకు.. వేటపాలెం మండల పరిధిలోని రామన్నపేట గ్రామ పంచాయతీకి చెందిన రెండు వార్డులకు జరుగుతున్న ఉప ఎన్నికల నామినేషన్ విషయంలో ఘర్షణ జరిగిందన్నారు. శనివారం పందిళ్లపల్లి గ్రామంలో జనసేన నాయకుడు ఆమంచి శ్రీనివాసరావు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి చీరాల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కరణం వెంకటేష్‌ను పరుష పదజాలంతో దూషిస్తూ మాట్లాడారు. ఆ దూషణల వీడియోను తన ఇంటి వద్ద నుంచి సోషల్ మీడియా వాట్సప్ గ్రూప్‌ల ద్వారా పంపించారని చెప్పారు. వివిధ వర్గాల మధ్య శత్రుత్వం కలిగించే విధంగాను, ప్రజా ప్రశాంతతకు భంగం కలించే విధంగా మాట్లాడటంతో అతని చర్యల వల్ల నియోజకవర్గంలో ఉద్రిక్త వాతావరణం నెలకొందన్నారు. ప్రశాంత వాతావరణాన్ని రెచ్చగొట్టే విధంగా ఉండటంతో అతనిపై 153ఏ సెక్షన్ ప్రకారం చట్టపరంగా వేటపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశామని డీఎస్పీ తెలిపారు. ఈ విధంగా ఎవరైనా ప్రజల మధ్య గొడవలు జరిగే విధంగా మాట్లాడినా లేదా సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపుల ద్వారా రెచ్చగొట్టే విధంగా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

ప్రమాదంలో మృతి చెందిన మహిళ గుర్తింపు

మార్టూరు: జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ మండలంలోని ఇసుక దరిశి గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని మహిళగా శనివారం పోలీసులు గుర్తించారు. ఎస్ఐ కే కమలాకర్ వివరాల మేరకు.. జొన్నతాళి సెంటర్‌లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఈమెను గుర్తు తెలియని యాచకురాలిగా స్థానికులు భావించారు. ఇలా ఉండగా ఇసుకదరిశి గ్రామానికి చెందిన వల్లపు గోవిందరాజులు మతిస్థిమితం లేని తన చెల్లెలు వల్లపు సుబ్బరావమ్మ (47) శుక్రవారం ఇంటి నుంచి కనిపించకుండా వెళ్లిపోయిందని శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో పోస్ట్‌మార్టం నిమిత్తం ఉంచిన మహిళ మృతదేహాన్ని పోలీసులు గోవిందరాజులుకు చూపించగా మృతురాలు తన చెల్లెలు సుబ్బరావమ్మగా గుర్తించాడు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి సుబ్బరావమ్మ మృతి చెందిన విషయమై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఎస్సైపై కేసు నమోదు


అద్దంకి: మత్తు మందు ఇచ్చి తనపై ఎస్సై లైంగికదాడికి పాల్పడినట్లు బాపట్ల జిల్లా అద్దంకి పట్టణానికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైనట్లు సీఐ రమేష్ శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గతంలో అద్దంకి ఎస్సైగా పనిచేసిన సమందర్ వలి పుట్టినరోజు పేరుతో తనను ఇంటికి పిలిచి మత్తు మందు ఇచ్చి లైంగికదాడికి పాల్పడినట్లు యువతి స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్

అక్కడికక్కడే వ్యక్తి మృతి

అద్దంకి రూరల్: ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన శనివారం మండలంలోని ధేనువుకొండ కాలనీ సమీపంలో చోటుచేసుకుంది. అందిన వివరాల మేరకు.. అద్దంకి మండలం కొంగపాడు గ్రామానికి చెందిన గుడిపూడి ప్రసాద్‌బాబు (48) మద్దిపాడు మండలంలోని గ్రోత్ సెంటర్‌లోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. ఈనేపథ్యంలో శనివారం ఉదయం బైక్‌పై పనికి వెళ్తుండగా మేదరమెట్ల–నార్కెట్‌పల్లి రహదారిపై ధేనువుకొండ సమీపంలోకి రాగానే రోడ్డుపైన ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై అనీల్‌కుమార్ సిబ్బందితో అక్కడకు చేరుకొని ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అందరితో కలివిడిగా ఉండే ప్రసాద్ బాబు ఆకస్మిక మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

డీఎస్సీ ద్వారా పీఈటీ పోస్టుల్ని భర్తీ చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న దేవేంద్రగౌడ్

గుంటూరుఎడ్యుకేషన్: ప్రభుత్వం త్వరలో ప్రకటించనున్న డీఎస్సీ–2023 నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీ పోస్టుల్ని భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఈ.దేవేంద్రగౌడ్ విజ్ఞప్తి చేశారు. బ్రాడీపేటలోని డీవైఎఫ్ఐ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిట్ ఇండియా–ఫిట్ స్కూల్స్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల మేరకు ప్రతి పాఠశాల, కళాశాలతో పాటు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పీఈటీ, ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల్ని భర్తీ చేయాలని కోరారు. జూనియర్, డిగ్రీ లెక్చరర్ల పోస్టుల భర్తీకి కూడా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సులు పూర్తి చేసిన 40వేల మంది అభ్యర్థులకు డీఎస్సీ–2023లో పోస్టుల్ని కేటాయించాలని కోరారు. సమితి రాష్ట్ర కార్యదర్శి ఎస్. బుజ్జిబాబు మాట్లాడుతూ వ్యాయామ విద్య వల్ల ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు శారీరకంగా, సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని తెలిపారు. సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణకాంత్, గౌరీశంకర్, రామకృష్ణ, నాగాంజనేయులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLE FOR RENT

■ 2023 మోడల్ Hyundai Venue కార్ గవర్నమెంట్ ఆఫీసులు మరియు బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును. Contact: 9490939786

EDUCATION

■ APOSS ద్వారా డైరెక్ట్ 10th, ఒకేసం॥లో ఇంటర్ 3సం॥లో ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BSc, BCom, BA లను పొందుటకు సంప్ర॥శ్రీసత్యసూర్య కాలేజ్ 4/18 బ్రాడీపేట, గుంటూరు 9348446079

■ Direct 10th, ఇంటర్ అన్ని గ్రూప్స్, BTech, BSc, BCom, BA, BSW, MBA, MCA, BTech డిస్కంటిన్యూ స్టూడెంట్‌కి ఎగ్జామ్ సెప్టెంబర్‌లో కలవు 7386706839

■ నిమ్రా ఎడ్యుకేషనల్ సొసైటీ వారి నిమ్రా ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ సైన్సెస్ నందు DMLT/DECG/DCARDIO/DRGA/DOA/ DOM /DANS /DREST /DMST. 2 సం.ల కోర్సులకు ఈ సం. నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q: Inter Pass & ఒకేషనల్ కోర్సులు SC, ST, BC & మైనార్టీ వారికి జగనన్న విద్యాదీవెన ద్వారా ఉచిత విద్య. ✆ 90103 49334, 94412 50210

పారా మెడికల్

■ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పారామెడికల్ కోర్సులకు 2023–25సం॥నకు అడ్మిషన్లుజరుగుచున్నవి. DMLT (ల్యాబ్ టెక్నీషియన్), DOA(ఆప్తాల్మిక్ అసిస్టెంట్), DRGA(రేడియోగ్రాఫిక్ అసిస్టెంట్), DMIT (ఇమేజింగ్ టెక్నాలజీ), DANS(అనస్థీషియా టెక్నీషియన్), DMST(ఆపరేషన్‌థియేటర్ టెక్నాలజీ) DCARDIO (కార్డియాలజీ టెక్నీషియన్), DDIALY (డయాలసిస్ టెక్నాలజీ), DOM(ఆప్టోమెట్రి టెక్నీషియన్), DECG (ఇ.సి.జి టెక్నీషియన్), DCLT (క్యాథ్‌ల్యాబ్ టెక్నాలజీ), DMPH(M) (మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్(మ)), Q:Inter, కాలపరిమితి 2సం॥లు, పరమేశ్వరి కాలేజ్, ఒంగోలు. ✆ 9840824225, 7207555888.

COACHING

■ లాంగ్‌టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2024 అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన. హాస్టల్ వసతి కలదు. శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

DISTANCE EDUCATION

■ ఓపెన్ 10th, ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, M.A, M.Com, M.Sc, MBA, MCA, ITI లకు పాస్ గ్యారంటీ శిక్షణ ఇవ్వబడును. సంప్ర॥ శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801

REAL ESTATE

■ గుంటూరు సిటీ శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ నామ్స్ ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ప్రీమియం డూప్లెక్స్ విల్లాస్ అమ్మకానికి కలవు. ✆ 8328419438

■ గుంటూరు to విజయవాడ to కంకిపాడు వరకు లింగమనేని రాఘవ జనచైతన్య అభినందన వెంచర్‌లో మీ ప్లాట్ అమ్మాలన్నా కొనాలన్నా (సం)మీ RK: 73824 22777, 94942 87778

■ గుంటూరు, విజయవాడ, Hyd, మంగళగిరి, కాజా, కాకాని, గోరంట్ల, లాం, GPR, జనచైతన్య, రామకృష్ణ, Ok సిటీ, మెగా సిటీ, రాజధానిలో ప్లాట్స్, పొలాలు అ/కొ. ✆8639001165, 9849473838

■ అపార్ట్‌మెంట్ కన్‌స్ట్రక్షన్ చేసుకోవడానికి అనువైన స్థలం గజం కేవలం రూ.12,000/- మాత్రమే 629, 800, 1000గజాలు ACME స్కూల్ ప్రక్కన ఈనాడు ఆఫీసు ఎదురు. 9848861016, 9948877227

■ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వ్యవసాయ, వ్యవసాయేతర భూములు వెంచర్ల కోసం ప్రముఖ సంస్థకు తక్షణం కావలెను. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు తక్షణం సంప్ర : 9948801112

COMMERCIAL SPACE FOR SALE

■ విజయవాడ, ఏలూరు రోడ్డు, చుట్టుగుంట మెయిన్ రోడ్డుకు 100 అ॥ దూరంలో శ్రీరామ్ ప్రియ ఎన్‌క్లేవ్ నందు నెలకు 1,70,000/- అద్దె వచ్చు 7000 Sft కమర్షియల్ స్పేస్, 1st ఫ్లోర్ అమ్మకం. ✆ 99083 46384, 86390 27608.

■ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు వినుకొండలో 1 సెంటు భూమి ధర రూ. 38000/- ఎర్ర చందనం మొక్కలతో రిజిస్ట్రేషన్. 400 ఎకరాల -CC కెమేరాలు-డ్రిప్-ఫెన్సింగ్. 9948180965

FLAT FOR SALE

■ నరసరావుపేట ప్రకాష్‌నగర్‌లో 60 అడుగుల రోడ్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్ 1233చ॥అడుగుల గల ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. 9390345444

■ గుంటూరు విద్యానగర్, 1వలైను, ఆంజనేయస్వామి గుడికి దగ్గరలో శ్రీ విష్ణు అపార్ట్‌మెంట్‌లో 2400 చ.అ.ల 3BHK ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ (తలుపులు, కిటికీలు మొత్తం టేకువుడ్ పాలీస్ 4ACలు, 3గీజర్స్, చిమ్నీ, ఆక్వాగార్డ్, ఫ్యాన్స్, ప్రొఫైల్ లైట్స్) మొదలగు సదుపాయాలతో (5 ఫ్లోర్స్, ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. No GST సంప్ర॥ 9848446754, 9848333996

■ పట్టిభనివాస్ : ఇన్నర్ రింగ్‌రోడ్డు రైల్వే గేటు దగ్గర అత్యంత నాణ్యతతో గార్డెన్ & వాటర్ ఫౌంటెన్‌తో 2 BHK ఫుల్ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ 38.50 లక్షలకే అమ్మబడును. ఫోన్ : 98481 10543, 70936 08070

■ రెడీ టు ఆక్యుపై : గుజ్జనగుండ్ల డి-మార్ట్ దగ్గర, పలకలూరు రోడ్డు, రత్నగిరినగర్, 3వ లైన్, 2BHK(1180 sft) Westఫేసింగ్, ఫుల్‌ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్, అంజనీ మూర్తి ఆర్కేడ్. 9885043899

■ గుంటూరు బృందావన్ గార్డెన్స్ Zudio షోరూం ప్రక్కవీధిలో గల 'రామవ' అపార్ట్‌మెంట్ ఫేజ్-2, 1st ఫ్లోర్‌నందు 2 BHK ఫ్లాట్ నెం-603 అమ్మకమునకు కలదు. కన్‌స్ట్రక్షన్ ఏరియా 640 Sqft. & ల్యాండ్ షేర్ 34-6 Sq.Yards ✆ 91820 81904, 98666 82222

■ 2BHK East Face Car Parking Lift - Gated Community Direct Buyers @ 7013230292

PLOT FOR SALE

■ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్‌లో 80 అ॥ రోడ్డు ఫేసింగ్‌లో చుట్టుగుంట సెంటర్ నుండి 2కి.మీదూరంలో వెంటనే గృహ నిర్మాణాలకు అనుకూలమైన ప్లాట్లు కలవు. గ॥ కేవలం 9000 మాత్రమే 7097972927

■ నరసరావుపేట to చిలకలూరిపేట హైవే ప్రక్కన నరసరావుపేట నుండి 6KM 200Mts దూరంలో జనీస్వరం కేంద్రీయ విద్యాలయం ప్రక్కన 300గ॥ తూర్పు, దక్షిణం కార్నర్ ప్లాటు అమ్మబడును. గ॥5000 9966311328

■ గుంటూరు నుద్దపల్లిడొంకలో ఇళ్లప్లాట్స్ అనువుగా ఉన్నాయి.1 ఎకరం ఉత్తరం ఫేసు, 60అ॥రోడ్డు కలిది. బైపాస్‌కి 1 KM &BR స్టేడియంకు2KM దగ్గరలో అమ్మకానికి కలదు 8919843766, 9396899129

■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు సెకండ్ ఫేజ్‌లో భవానినగర్ పడమర, దక్షిణం కలిగిన రోడ్డుకి అనుకొని ఉన్న స్థలం అమ్మబడును. కొలతలు 55x68 =415గ॥ 6305874799

■ గుంటూరు విద్యానగర్ ఒకటవలైను చివర సీతయ్య డొంకలో దక్షిణం, పడమర రోడ్డుకు అనుకొని ఉన్న స్థలం అమ్మబడును. కొలతలు 72x114=912 6305874799

■ గుంటూరు పలకలూరు రోడ్డు నందు 650 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. చ॥గ॥ 57000/-లు మాత్రమే. సంప్రదించగలరు. 9440837515

■ తాడికొండ గ్రామంలోని MRO ఆఫీసు దగ్గర 3557.4చ॥గ॥ల స్థలం SBI ఈ-వేలం ద్వారా 18.08.2023 తేదీన అమ్మకమునకు కలదు. రిజర్వు ధర: 94లక్షలు. 6303031167

■ నరసరావుపేట ఇస్సప్పరోడ్‌లోని పల్నాడు జిల్లా కలెక్టర్ ఆఫీసు నుండి 3కి.మీ దూరంలో మూడు రోడ్లు (తూర్పు పడమర దక్షిణం) గల 50-100 కొలతలుగల ప్లాట్ అమ్మబడును. 9390345444

■ 896 చ॥గ॥లు స్థలము గుంటూరు సిటీ J.K.C. రోడ్ అదితి/ R.T.O.ఆఫీస్‌కి (Prime Location) దగ్గరలో ఇన్వెస్టర్స్‌కి, బిల్డర్స్‌కి ఉపయోగకరమైనది అమ్మబడును. డైరెక్ట్ పార్టీస్ Cont: 63097 63997

■ గుంటూరు బస్టాండ్ నుండి 6కి.మీ బుడంపాడు రోడ్ ప్రక్కనే వెంచర్ నందు 40, 33అ. తారు రోడ్లు, కరెంట్ సౌకర్యం. చ.గ.రూ.8500/- స్పాట్ రిజిస్ట్రేషన్. 8317528192

■ అమరావతిరోడ్డు గోరంట్లలో గల రవితేజ వెంచర్ మరియు ఇతర వెంచర్‌లో ప్లాట్స్ కొనబడును. సంప్ర॥ 9502168948

■ అమరావతి రోడ్, మెయిన్‌రోడ్డుకి 5వ బిట్టు, గోరంట్లలో నార్త్‌ఫేసింగ్ స్థలం (79x57 చ.గ.) అమ్మకము కలదు. విల్లాస్, అపార్ట్‌మెంట్స్‌కు అనువైనది. ✆ 98863 13007, 99851 53208.

■ రాజధాని అమరావతి దగ్గర 90 ఎకరాల వెంచర్‌లో గజం : 4,500/- రూపాయలు స్పాట్ రిజిస్ట్రేషన్. మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. ఫోన్: 63020 15823, 77808 08357

■ తెనాలిలో మంచి వాతావరణంలో నిర్మించబడిన 2BHKఫ్లాట్(తూర్పు)1121.Sft,3వఫ్లోర్,కార్ పార్కింగ్ జిమ్,బ్యాడ్మింటన్‌కోర్ట్, పంక్షన్‌హాల్, కిడ్స్ ప్లే ఏరియా, జనరేటర్ సౌకర్యంతో అమ్మకం. 9493716171

■ చిలకలూరిపేట, నరసరావుపేట స్టేట్ హైవే ప్రక్కన అమీన్‌సాహెబ్ పాలెం గ్రామ పంచాయతీ లోని సాయి గార్డెన్స్ నందు 50x27కొలతలు గల తూర్పు ఫేస్ ప్లాటు అమ్మబడును. 9959781555

OLD BUILDINGS

■ పాత బిల్డింగ్‌లు, పెంకుటిళ్లు, రేకులషెడ్‌లు, పగుల గొట్టబడును, పాత కలప, దర్వాజాలు, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర: 9703290782, 9700442419

RENT

■ 12,000 Sft Commercial Hospital Building for Rent in Eluru, Near Old Bus Stand, Contact Cell: 98481 12379.

TO-LET

■ గుంటూరు బ్రాడీపేట 6/18 సూర్యోదయ రెసిడెన్సీలో 3BHK-1750 తూర్పుఫేసింగ్ ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. కారు పార్కింగ్ సౌకర్యం 9849102883, 8142133335

■ గుంటూరు బ్రాడీపేట 6/21లోని ఫస్ట్ ఫ్లోర్ నందు 2.5 BHK హౌస్ అన్ని సౌకర్యములతో అద్దెకు కలదు. సంప్ర॥ 9629341231

■ గుంటూరులో చుట్టుగుంట సెంటర్ నందు 4000 చ॥అ॥ ఏరియా గల గోడౌన్ లేదా బిల్డింగ్ అద్దెకు కావలెను. ✆ 9652227565

■ To-Let - 3 BHK with Attached Toilets - 1500 Sq.ft - Near Bhashyam Titanic Campus, Gorantla, Guntur. Rent : 12000 /- PM. (C) : 88866 54339

TO-LET / FOR SALE

■ గుంటూరు అరండల్‌పేట 9/2 లైను D.No. 6-9-26, గ్రౌండ్ ఫ్లోర్, 2వఫ్లోర్, 3వఫ్లోర్, 148 చగ॥(1200 Sft) సౌత్‌ఫేసింగ్ కమర్షియల్ అద్దెకు/అమ్మబడును 9700118383

TOLET COMMERCIAL

■ సత్తెనపల్లి నడిబొడ్డున శ్రీచైతన్యస్కూల్ ప్రక్కన న్యూ 4 స్టేయిర్స్ కమర్షియల్ బిల్డింగ్ 5100 చ॥అ॥ లిఫ్ట్ ఫైర్ సేఫ్టీ అన్ని వసతులతో హాస్పిటల్ బ్యాంకులకు అద్దెకు ఇవ్వబడును. 7013919589

■ నరసరావుపేట స్టేషన్ రోడ్, కోర్ట్ ఎదురు గల కార్నర్ బిల్డింగ్ నందు 2, 3 ఫ్లోర్స్ ఆఫీస్, కమర్షియల్ పర్పస్ కి అద్దెకు కలదు. 9440751623, 9347097520

SERVICES

■ K K మార్బుల్ & గ్రానైట్స్. మా వద్ద అన్ని రకముల మార్బుల్ టైల్స్ & గ్రానైట్ వర్క్ చేయబడును. మారుతీ నగర్, గుంటూరు 8500815379

ASTROLOGY

■ శ్రీ అగస్త్యమహర్షి శివనాడి జ్యోతిష్యాలయము మీ బొటన వేలిముద్ర ద్వారా మీ భవిష్యత్తు, ప్రస్తుతం నుండి జీవితం చివరివరకు చెప్పబడును. బొంగరోడ్డు,గుంటూరు 8801207662

■ మీకు నిద్ర రావటం లేదా, ఆరోగ్య సమస్యలు ఉన్నాయా, డిప్రెషన్ కి గురిఅవుతున్నారా, టెన్షన్ ఫీల్ అవుతున్నారా, అయితే ఒకసారి బాబాని సంప్రదించండి. మీ సమస్య కేవలం ఒక గంటలో పరిష్కరించబడును. ఫోన్ 8143569442, 8897145175

BUSINESS OFFER

■ పెట్టుబడితో పనిలేకుండా రియల్‌ఎస్టేట్/ఇన్ఫ్రాటెక్ డైరెక్ట్ సెల్లింగ్ రంగాలలో మీకు నచ్చిన సబ్జెక్టులో లీగల్‌గా గౌరవప్రదంగా 30కోట్ల అద్భుతంగా డెవలప్‌చేసుకోవాలనుకునేవారు 9182427784

■ అద్భుత అవకాశం: బిజినెస్ అంటే భయపడేవారికి మీ పెట్టుబడికి Daily Income, సంప్రదించండి : 8143514395

BOREWELLS

■ విజయబోర్‌వెల్స్4-1/2,6-1/2,7"&8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. హరిహరమహల్ ఎదురుగా, L.V.R క్లబ్ ప్రక్కన, గుంటూరు. 9866222717, 9848183867

FOR SALE

■ గుంటూరు అమరావతి రోడ్డు, సత్రం సెంటర్ వద్ద రన్నింగ్‌లో ఉన్న టిఫిన్ సెంటర్ అమ్మకంనకు కలదు. ఆసక్తి గల వారు సంప్ర: 94901 05939

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ (100% జెన్యూన్) సంప్ర : ✆ 945 945 3338

HEALTH CARE

■ మొలలు, దీర్ఘకాల తలనొప్పి, కిడ్నీస్టోన్స్, కిడ్నీఫెయిల్యూర్, సెక్స్‌బలహీనత, క్యాన్సర్ (పాలియేటివ్) స్త్రీల జబ్బు సమస్యలు - అన్ని దీర్ఘకాల వ్యాధులకు హోమియో మందులుకొరియర్‌ద్వారా పంపబడును 8790412282

MACHINES FOR SALE

■ TATA Hitachi Zaxis-370, Two Machines For Sale, Model-2021, Running Hours 15000, Good Running Conditions, @ Andhra Pradesh Granite (Midwest)Pvt.Ltd., Chimakurthy,Ongole - AP. Ph : 7032643709, 9000899762.

MARRIAGE SERVICE

వధువు కావలెను

■ కాపు/వయసు: 62 సం॥లు/ సొంత వ్యాపారం సొంత ఇల్లు/ భార్య పిల్లలు లేరు/ కులప్రసక్తి లేదు. అందమైన వరునికి వధువు కావలెను. నో బ్రోకర్స్. డైరెక్ట్ సంప్ర: 96526 89566

PASSPORT MISSING

■ VUDUMALA PRIYANKA D/o Siva Reddy, D.No.2-14-27/A, Stambhala garuvu, Narsireddypalem, Guntur, Guntur Dist-522006 on 10-08-2023, I am traveling from my home to Omega Hospital Guntur, I lost my original PASS PORT NO. S4937441, issued at Chennai 08/10/2018 and expiry 07/10/2028, If any one found cont: 8125602274

PEST CONTROL

■ చెదపురుగులు, బొద్దింకల నివారణ. 5 సం॥ గ్యారంటీ ANISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లావణ్య పెస్ట్ కంట్రోల్, పట్నంబజార్, గుంటూరు. ఫోన్ 8978672824, 9848131213

OLD AGE HOME

■ హరేకృష్ణ హోంకేర్ వంట/ ఇంటిపని పేషెంట్స్‌ను, వృద్ధులను, పిల్లలను 24 గం॥లు చూసుకోవడానికి మీ ఇంటివద్దకే పంపబడును. విజయవాడ ఫోన్ 9840628889/ 9640638899

WANTED

■ గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, మంగళగిరి, చిలకలూరిపేట,పొన్నూరు, తెనాలినందు సెక్యూరిటీగార్డ్స్ సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్ కావలెను. 2సం॥ Exp.జీ.15000-20000 PF,ESI 9100097782

■ గుంటూరులోని యాపిల్ డెంటల్ కేర్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ రిప్రజెంటేటివ్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే (Male) 9246770555

■ Wanted Girls aged 18-24 Yrs to work as sales girls in a jewellery shop. Uttam jewellers. Fruit market main road, Lalapet, Guntur 9700811201

■ మదత మంచాల లాడ్జి నందు పేర్లు వ్రాయుటకు 10th P/F అయిన మగ మనిషి కావలెను.T:6PM-6AM, Rest, 11PM-6AM 9885282786

■ SS9 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. ఉచిత శిక్షణ మరియు ఉద్యోగం. Age: 18–22సం॥Qul:10th 7995152535

■ గుంటూరు అమరావతిరోడ్డు పోస్టల్‌కాలనీ నందు ప్రముఖ గ్రూప్ హౌస్‌లో పనిచేయుటకు పెళ్ళిఅయిన వాచ్‌మెన్ కావలెను.వసతి సౌకర్యం కలదు 9160589272

■ పేరేచర్ల, నల్లపాడు, హౌసింగ్ బోర్డు, గుంటూరులలో సెక్యూరిటీగార్డ్స్ అర్జంటుగా కావలెను. 12గం॥డ్యూటీ, ఆకర్షణీయమైన జీతం కలదు 7386585946

■ గుంటూరు సీతానగర్, 4వలైను SBI ప్రక్కన గల బ్యాకరీ షాపు నందు వర్క్ చేయుటకు హెల్పర్లు, సేల్స్‌మెన్స్ కావలెను. సంప్ర॥ 9440842003

■ ప్రముఖ ప్రాజెక్ట్ (DDUGKY) సంస్థ నందు ఇంగ్లీష్‌ఫ్యాకల్టీ,ITఫ్యాకల్టీ, బ్రాడ్ బాండ్ ఫ్యాకల్టీ మరియు టెలికాలర్స్ PRO's అర్జెంటుగా కావలెను 9951279786, 9032916708

■ గుంటూరు డి.సి.యం.యస్ గుంటూరు వారి PMBJK మెడికల్ షాపు గుంటూరు నందు పని చేయుటకు డి.ఫార్మసి/బి.ఫార్మసి సర్టిఫికెట్‌తో పాటు అనుభవం కలిగియున్న అభ్యర్థులు కావలెను. mail id: gdcms.bm@gmail.com 9849924429, 9908680267

■ డిగ్రీ అర్హత కలిగి కంప్యూటర్ అనుభవం ఉన్న లేడీ టెలీకాలర్స్ కావలెను. జీతం॥ రూ. 12,000/- సంప్ర: శ్రీదివ్య ఇనిస్టిట్యూషన్, 2/3 అరండల్‌పేట, గుంటూరు. 73967 55801

■ బిల్లింగ్ ఆపరేటర్ కావలెను. జీతం॥ 15,000/- అర్హత: డిగ్రీ పాస్, కంప్యూటర్ నాలెడ్జి. వయస్సు: 26సం॥పై వారు, అడ్రస్: చిన్నారి లోకం షోరూమ్, గుంటూరు. 6300435839

■ సిటీ జంబో జిరాక్స్ 9/1 అరండల్‌పేట గుంటూరులో పనిచేయుటకు 10th/ఇంటర్ చదివిన యువతి యువకులు కం॥ఆపరేటర్స్ (Male) గుంటూరు లోకల్స్ మాత్రమే. 9441065559

■ గుంటూరు, మంగళగిరి, వెల్లంపల్లి ఏరియాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు వెంటనే కావలెను. 9866618811, 9866618877

■ గుంటూరు లక్ష్మీపురం మెయిన్‌రోడ్‌లోని సాంప్రదాయ పిండి వంటలు స్వీట్‌షాప్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ లేడీస్ & బాయ్స్ కావలెను. 98665 15695

■ కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో మా ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని ఇంటి వద్ద మరియు ఆఫీసు వద్ద బాగోగులు చూసుకొనుటకు ఏ బాదరబంది లేని మగవారు మాత్రమే కావలెను. కనీసం 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: 12000/- + బోనస్ : 40000/- మరియు భోజనం, వసతి కల్పించబడును. వివరములకు 9010299252 ఫోన్ నెంబర్‌ను సంప్రదించగలరు.

■ తన్వి ఫుడ్స్ నందు పనిచేయుటకు ఆకర్షణీయమైన సేల్స్ గర్ల్స్ & బాయ్స్, కంప్యూటర్ డిజైనర్స్ కావలెను. చంద్రమౌళినగర్, 1/3 లక్ష్మీపురం, గుంటూరు. ✆ 8465901139

■ చౌడవరం, లలితపీఠం మరియు SBI బ్యాంక్ దగ్గర, హైవే విల్లా 403, 4వ ఫ్లోర్ 2B/R, 1170Sft ఫుల్ ఫినిష్డ్ గల ఫ్లాట్ అన్ని వసతులతో అమ్మబడును. 8246481878

■ తెనాలిలోని సుజికి షోరూం నందు పని చేయుటకు సేల్స్ సర్వీస్ మేనేజర్లు మరియు బ్యాంక్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అ: డిగ్రీ, అనుభవం బట్టి జీతం. 9989779977

■ లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: Inter to Degree, జీతం: 7000/- to 12000/-, Time: 9:30am to 5:30pm. అడ్రస్: RTC బస్టాండ్ దగ్గర, గుంటూరు. 7671080354

■ గుంటూరు డాక్టర్స్ & స్టాఫ్ కావలయును. డాక్టర్స్‌కు రెండు క్లినిక్‌లు అద్దెకు ఇవ్వబడును. లేదా పర్సంటేజ్, శాలరీ మీద క్లినిక్ రన్ చేయుటకు కావలెను. 9440542667

■ స్టూడియోలో పనిచేయుటకు అనుభవం ఉన్న ఆల్బమ్స్ డిజైనర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ఆదిత్య డిజిటల్ స్టూడియో, 12/8 అరండల్‌పేట, గుంటూరు. 9849022578

■ గుంటూరులో ప్రముఖ ఫుడ్ ప్రొడక్ట్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీ నందు పని చేయుటకు డ్రైవర్లు, డెలివరీ బాయ్స్, హెల్పర్స్ కావలెను. 8142499939, 9032280008

■ INC ఆఫీస్ నందు పనిచేయుటకు యువతి యువకులు కావలెను. P/T-9K / F/T - 24K. ఇతర వివరాలకు ✆ 9848669434

■ గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు మేనేజర్, పంప్ బాయ్స్, పంప్‌గర్ల్స్ కావలెను. P/T, F/T కలదు. Day/Night డ్యూటీ కలవు 9290408306, 8074546302

■ గుంటూరు బోయపాలెం, మార్టూరు సమీపంలో గల ప్రముఖ స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ గార్డ్స్ M/F కావలయును. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం కలదు. 9848091341, 9966701327

■ బ్యాంకింగ్ సెక్టార్‌లో అనుభవం ఉన్న లేడీ కౌన్సిలర్ & లేడీ టెలికాలర్స్ కావలెను. అ: B.Tech, MBA, MCA గుంటూరు లోకల్ వారికి ప్రాధాన్యత. 90100 35222

■ Wanted Experienced NS Teacher to Work at Cherukupalli. Good Salary will be given as per Experience ✆ 9989760123, 9391280388

■ Wanted Lady Teachers to teachrs to teach Science from classes III to VIII. Fluency in english is must. Cont: GKR High school, Pattabhipuram, 1st line,GNT 9493765964

■ గుంటూరు ఆటోనగర్‌లోని రాజ్ TVS 3వీలర్ ఆటోషోరూమ్ నందు పనిచేయుటకు అనుభవం గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ & మెకానిక్స్ కావలెను 0863-2879270, 7382058234

■ Wanted Sales Executives for NEXA Car Showrooms in Guntur & Narasaraopet. Experience/ Freshers in sales can apply. 9100787054

■ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు P/T, F/T వెయిటర్లు, సప్లయర్లు, కిచెన్ సూపర్‌వైజర్లు కావలెను. భోజన వసతి సౌకర్యం కలదు 9573271161, 8143198968

■ గుంటూరు మంగళదాస్‌నగర్‌లోని సిమ్స్ కళాశాల నందు హాస్టల్ వార్డెన్స్ జంట్స్ కావలెను. ఆసక్తి గల వారు సంప్ర॥ 9703964444, 6303022024

■ కృష్ణసాయి క్లాత్‌శారీస్ నందు పని చేయుటకు హెల్పర్లు పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ అశోక్ నగర్, 4/1, గుంటూరు 9885513844

■ ఉచిత రెండునెలల హోటల్‌మేనేజ్‌మెంట్ కోర్సులు ఫ్రీ యూనిఫామ్, షూస్‌బుక్స్, కంప్యూటర్ కోర్సులు ఫ్రీ వసతి భోజనం. ప్రముఖ స్టార్ హోటల్స్‌లో ఉద్యోగాలు ఒక సం॥ తరువాత విదేశాలలో ప్లేస్‌మెంట్.అ: 10th. వ:18-30సం॥ 9908739858, 8919170674

■ గుంటూరు హోమ్ హెల్త్ కేర్ సర్వీసెస్. శ్రీమంతుల ఇళ్ళలో పేషెంట్స్‌ను చూసుకొనుటకు ఆడ మగ స్టాఫ్ కావలెను. జీ: 15000/- to 25,000/- ఫ్రీఫుడ్-రూమ్. 9866781118, 9010996737

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్ (Tally అనుభవంతో) కావలెను. అనుభవం బట్టి మంచిజీతం. 9490157852

■ Wanted interview on Aug 11th, 12th, 13th Between 11am-4pm for store Assistant for Chillies Godown Male PUC/Degree with Computer & Excel Knowledge with 1 & 2 Yrs Exp. ACE Exports D.No: 8-215-8 Revenue ward No.60, Near Bunthapadu Busstop, Guntur. Ph:9035877456, 7702931566, mail: vnmurthy@gmail.com

■ యడ్లపాడు మం॥ వంకాయలపాడులో గల ప్రముఖ కెమికల్ పార్క్ తయారీ కం॥ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, Tally అనుభవం గల అకౌంటెంట్ కావలెను. మంచిజీతం. 9490157858

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో గుంటూరు లోకల్ నందు 12గం॥పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీగార్డులు అర్జంటుగాకావలెను. అ:10th పాస్, ఉచిత భోజనం కలదు. జీ:12500 9553013430, 9347294830

■ గుంటూరు నరసరావుపేట జిల్లాలో పని చేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 12 వేలు+ ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర: 9393957522.

■ విజయవాడ గురునానక్‌కాలనీలో ప్రారంభమయ్యే Amyra Silver Store నందు పనిచేయుటకు సీనియర్ సేల్స్‌మెన్ / ఉమన్ కావలెను. Qly : ఇంటర్ / డిగ్రీ అర్హత 21 to 30 Y. జీతం 15 to 20 వేలు ESI & PF కలదు. సంప్ర॥ ✆ 99855 55073

■ జాబ్స్: టెలికాలర్‌లు, సెక్యూరిటీ గార్డులు, హౌస్‌కీపింగ్ లేడీస్, సిసి టివి ఆపరేటర్, ఆయాలు కావలెను. ✆ 89853 83633 / 89855 97933

■ మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95738 33520, 90596 33520.

■ MEENAXY PHARMA(P) Ltd, Wanted Accountant-01, Sales Executives-2, MBA Marketing-4 at Hyderabad. ✆ 90005 95965, 96183 50980.

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, వార్డ్ బాయ్స్, భార్యాభర్తలు కావలెను. ఫోన్ : 8801036831, 9246585901

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ 18K, ఏజెంట్ కమీషన్ 3K ఫోన్ : 9848571888

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.